పాదరసం రంగు డిన్నర్ జాకెట్లో ఫ్లాష్ లైట్ల వెలుగులో గులాభీ రంగు శుక్రవర్ణ మహంత బుగ్గలు, పెదవులు మరింత ప్రకాశవంతంగా మెరుస్తున్నాయి డైనింగ్ హాల్‌కు ఎడమ్ ప్రక్కన ప్రత్యేక వేదిక మీద మాడ్రియల్ సింగర్స్ మంద్ర స్వరంతో ఆలపిస్తున్న గీతాలు. ఆహుతుల్ని మత్తులోకి తీసుకెళ్తున్నాయి డైనింగ్ టేబుల్ మధ్యన శుక్రవర్ణ మహంత కూర్చున్నాడు. ఎడమ ప్రక్కన కుందనిక, కుడి ప్రక్కన క్వీన్ ఎలిజబెత్, ఆమెకు కొంచెందూరంలో బ్రూక్ షీల్డ్స్ ఆ తర్వాత మైకేల్ జాక్సన్, బెనజీరో భుట్టో వరసగా......అతిథులందరూ కూర్చున్నారు.

లైట్ బ్లూ కలర్ యూనిఫార్మ్‌లోని సిబ్బంది బంగారు ప్లేట్స్‌లో వంటకాల్ని వినయంగా వడ్డిస్తున్నారు.

కాస్ట్‌లీ జోకులు,విలువయిన నవ్వులు, ఖరీదయిన సొగసులు.....అంతర్జాతీయ వ్యాపార సంబంధాలు.......సుతిమెత్తని నవ్వుల వెనక ఎత్తు గడలు........ఊహకు అందని వ్యక్తుల విచిత్ర వ్యూహాల వింత సమ్మేళనం

రాబర్ట్ మర్చంట్ అధ్వర్యంలో డిన్నర్ ఏర్పాట్లు సిస్టమెటిగ్గా జరిగిపోయాయి.

ఆ ఏర్పాట్లను చూసి ఆనందించాడు మహంత.

ఒక్కసారిగా హాలు నిశ్శబ్దంతో నిండిపోయింది.

తన ఆతిధ్యాన్ని స్వీకరిస్తున్న రేర్ గెస్టులవైపు ఆనందంగా చూసి.

ఆకస్మాత్తుగా ఏదో జ్ఞాపకానికొచ్చి.......

తల తిప్పి తన ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ రాబర్టు మర్చంట్. రెండడగులు ముందుకు వేసి......

"ఎస్ మిస్టర్ చీఫ్! మీరు చెప్పినట్టుగానే సిద్ధార్థ ఈ ఫంక్షన్‌కు రాకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేశాను" ఇంగ్లీషులో చెప్పాడు రాబర్టు మర్చంట్.

సిద్ధార్థ మహంత.......మరణించిన మొదటి భార్య మాయాదేవి కొడుకు.

మహంత ఎంపైర్‌కి కాబోయే వారసుడు.

"ఈ ఫంక్షన్‌కి సిద్ధార్థని మీరు ఎతో చేస్తుంటే బావుండేది" నెమ్మదిగా అంది సెకెండ్ వైఫ్ కుందనిక.

ఆమె గుండ్రటి కళ్ళవైపు సూటిగా చూశాడు మహంత మహంత కనుచూపుల్లోని భావాన్ని వెంటనే గ్రహించిన కుందనిక మరో మాట మాట్లాడలేదు.

సిద్ధార్థ విలక్షణమైన పేరులాగానే, విలక్షణమైన వ్యక్తిత్వం..........వ్యక్తిత్వం ఒక వ్యక్తి సహజంగా వచ్చే గుణం, కానీ, సిద్ధార్థ విషయములో అది తయారు కాదు. ఒక శిల్పి, శిల్పాన్ని తయారు చేస్తున్నట్టుగా సిద్ధార్థను తయారు చేస్తున్నాడు మహంత.

సిద్ధార్థ మహంత ఏకైక కుమార రత్నమని అందరికీ తెలుసు

కానీ........సిద్ధార్థ ఎక్కడుంటాడో, ఎలా వుంటాడో, ఏం చేస్తున్నాడో ఎవరికీ తెలీదు.

ఒక్క మహంతకు, రాబర్టు మర్చంట్‌కు తప్ప

సిద్దార్థ జ్ఞాపకం రాగానే మహంత హృదయం ఆనందంతోనూ, గర్వంతోనూ వుప్పొంగిపోయింది.

అప్పటికి గెస్టులు ఒక్కొక్క రూ డైనింగ్ టేబుల్ దగ్గర్నించి లేవడం ప్రారంభించారు.

*  *  *  *  *  *

కోస్టాడీ సోల్ బీచ్ ప్రాంతంలోని ఎయిర్‌పోర్టులో స్పెషల్ ఫ్లైట్స్ ఒక్కొక్కటీ నెమ్మదిగా పైకి లేస్తున్నాయి.

తన సహజమైన పద్దతిలో రాయల్ గెస్ట్‌లకు వీడ్కోలు పలుకుతున్నాడో మహంత.

క్వీన్ ఎలిజబెత్, బిల్‌క్లంటన్, యాసర్ అరాఫత్, బెనజీర్‌భుట్టో, రాస్‌పెరో, మైకేల్ జాక్సన్ ఎక్కిన ఫ్లైట్స్ గాల్లోకి ఎగుతున్నప్పుడు స్పెషల్ ఆర్మీ వాయించిన వీడ్కోలు సంగీతం హృదయంగా వుంది.

ఎయిర్ పోర్టు దగ్గర్నించి తిరిగొస్తూ బీస్ మైదానంలో ఆగాడు మహంత.

భీచ్ పోర్టులో లాండ్ చేసిన మహంతకు చెందిన స్పెషల్ డొమెస్టిక్ షిప్పుల్ని చూస్తున్నారు కొంతమంది గెస్టులు.

ఆరెండు డొమెస్టిక్ షిప్స్ రెండు ప్యాలెస్‌ల్లా వున్నాయి. సముద్ర ప్రయాణాలు చేసేటప్పుడు అ షిప్పుల్ని వాడతాడు మహంత. ఒక షిప్‌లో తను, తన ఫామిలీ, తన పర్సనల్ స్టాఫ్.....రెండో షిప్‌లోమిగతా డొమెస్టిక్ స్టాఫ్

ఇంటర్నేషనల్ బిజినెస్ కాన్ఫరెన్స్‌ల్ని, తన పర్సనల్ షిప్‌లో ఏర్పాటు చేయడం మహంత వరదాల్లో ఒకటి.

కాసేపు అక్కడ గెస్టులతో గడిపిన........

తిరిగొస్తున్న మహంత గబుక్కున రాబర్టు మర్చంట్ వైపు తిరిగాడు.

"వేరీజ్ మిస్టర్ దేశ్‌ముఖ్......కృపానంద దేశ్‌ముఖ్?"

కృపానంద దేశ్‌ముఖ్ తన బర్తడే పార్టీకి రావడం ఇప్పటికీ ఆశ్చర్యంగానే వుందతనికి.

కృపానంత దేశ్‌ముఖ్ కాలంతో పరుగెట్టే మనిషి. కొన్ని గంటల కాలాన్ని తన పుట్టినరోజు కోసం దేశ్‌ముఖ్ వెచ్చిచ్చాడంటే!?

ఏదోవసరం, ఏదో ఆలోచన, ఏదో వ్యూహం లేనిదే అంత దూరం నుంచి కృపానంద ఇక్కడకు రాడు.

అకస్మాత్తుగా ఆలోచనల్లో పడ్డ తన చీఫ్ ముఖంలోకి సాలోచనగా చూసాడు ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ రాబర్టు మర్చంట్.

చీఫ్‌గానే గుర్తిస్తారు, సంబోధిస్తారు.

"డోంట్‌వర్రీ రెస్పెక్టడ్ చీఫ్! ఇక్కడ కొచ్చిన మన గెస్టుల ప్రతికదలిగా మీదా మన ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ నిఘా వేసింది. స్పెషల్ రిపోర్ట్సు రెడీగా వున్నాయి మీరు చూస్తానంటే......"

మెత్తగా, మెల్లగా నవ్వాడు రాబర్టు మర్చంట్.

డిన్నర్ ప్రోగ్రామ్ తర్వాత దేశ్‌ముఖ్ కన్పించలేదు. బహుశా తన గెస్ట్‌హౌస్‌లో రెస్టు తీసుకుంటున్నాడేమో........

నో...... ఇట్స్ నాట్.....కరెక్ట్.......తన అంచనా తప్పు

దేశ్‌ముఖ్ బిజినెస్ లైఫ్‌లో రెస్టు......జర్నీలప్పుడే.....ఫ్లైట్స్‌లోనే రెస్టు తీసుకుంటాడు. ఆ విషయం మహంతకు బాగా తెలుసు.

దేశ్‌ముఖ్‌ని చూసిన దగ్గర్నించీ తెలియని వర్రీతో సతమతమవుతున్నాడు మహంత.

"వేరీజ్ హి నౌ?" అడిగాడు మహంత.

ఆ సమయంలో వాళ్ళిద్దరూ........

ఫోర్టు ఏరియానుంచి లీజర్ అవర్ రిసార్టుకి వెళ్ళే సిమెంట్ రోడ్ మీద పోర్టు ఫిఫ్తు జనరేషన్ కారులో కూర్చున్నారు.

ఆ కార్లో ప్రపంచంలో ఎక్కడికయినా, ఏ క్షణంలోనయినా మాట్లాడటానికి అవసరమయిన కమ్యూనికేషన్ సిస్టమ్ వుంది.

అలాగే మార్బెల్లా సిటీలో ఎక్కడ, ఏ మారుమూల ప్రాంతాన్నయినా చూడటానికి అవసరమయిన సాటిలైట్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ వుంది.

రాబర్టు మర్చంట్ పోర్టబుల్ టీవీ ఆన్ చేశాడు. లేడీస్ హేండ్ బ్యాగ్ సైజులో వుందా పోర్టబుల్ టీవీ.

ఛానల్స్ బటన్స్‌ని ప్రెస్ చేస్తున్నాడు రాబర్టు మర్చంట్.

దేశ్‌ముఖ్ కెటాయించిన గెస్ట్ 'వేస్' మెయిన్ గేట్......పోర్టికో- స్విమ్మింగ్ ఫూల్ .....బార్ రూమ్ .....లివింగ్ రూమ్.....గార్డెన్......ఎక్కడ- ఎక్కడా..........

దేశ్‌ముఖ్ కన్పించకపోవడంతో అయోమయంగా రాబర్టు మర్చంట్ మహంత వైపు చూశాడు.

ఎఫ్.బి.ఐ స్పెషల్ డిటెక్టివ్ తన ఎంపైర్‌లోకి రహస్యంగా చొరబడినట్టుగా వుంది మహంత. పరిస్థితి.

అతని ముఖం ఎందుకో అకస్మాత్తుగా వివర్ణమైపోయింది.

"ట్రేస్ హిమ్ ఇమ్మీడియట్లీ" ఆర్డర్ జారీ చేశాడు మహంత.

మహంత తన బ్రెయిన్స్‌కు పదును పెట్టటం ప్రారంభించాడు

రాబర్టు మర్చంట్........

అన్ని విధాలుగా దేశ్‌ముఖ్ కోసం ప్రయత్నాలు ప్రారంభించాడు.

*　　　*　　　*　　　*　　　*　　　*

సరిగ్గా......

అదే సమయం......

ఇండియా.....ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమలోని ఓ కుగ్రామం కడపకు దాదాపు యాభయ్ మైళ్ళ దూరంలో వుంద గ్రామం........

వెయ్యి గడపల గ్రామం.....

కరువు వాతపడి అస్తిపంజరంలా వుందా గ్రామం........

ఆ ఊరు మధ్యలోఓ శివాలయం.

గర్బగుడి పై కప్పు ఎప్పుడో శిధిలమైపోయింది.

శివాలయానికి పూజారి లేడు. శివలింగానికి అచ్ఛాదన లేదు.

వారానికో రోజు......

అసుర సంధ్య వేళ శివుని దీనావస్థకు జాలిపడి అ వూరి ఎలిమెంటరి స్కూలు లెక్కల మాస్టారు సుబ్బారెడ్డి, భార్య అనసూయమ్మ, నూనెదీపం వెలిగించి దేవునికో దండం పెడుతుంది.

ఊరుని కరువునుండ కాపాడమని వేడుకుంటుంది.

ముప్పై ఏళ్ళుగా అవిడ వేడుకుంటున్నా, ఆ ఊరి పొలాల్లో పచ్చ గడ్డి మొలవలేదు.

పైరుగాలి నిండలేదు......ప్రభుత్వాలు పట్టించుకోవు

మసక చీకట్లో ఊరు మర్రిచెట్టులా వెల వెలబోతోంది.

ప్రస్తుతం.......

అనసూయమ్మ చెంబుడు నీళ్ళతో శివలింగాన్ని శుభ్రం చేసింది.

మట్టి ప్రమిదలో నూనె పోసి, పక్కన నిల్చున్న భర్త సుబ్బారెడ్డి వేపు చూసింది.

సుబ్బారెడ్డి జేబులోంచి అగ్గిపెట్టె తీసు ఆమెకు అందించాడు

అగ్గిపుల్ల తీసి వెలిగించి, ప్రమితలోని వత్తికి అంటించింది.

వత్తి వెలిగింది. ఆ ప్రాంతమంతా చిరు కాంతితో నిండిపోయింది. ఆ వెలుగు క్షణ కాలమే!

తలుపులు, గోడలు లేకపోవడం వల్ల విసురుగా వచ్చిన గాలికి దీపం ఆరిపోయింది.

మళ్ళీ వెలిగించింది అనసూయమ్మ.

మళ్ళీ దీపం ఆరిపోయింది.

వెలిగించడం, ఆరిపోవడం, భర్త వేపు నిస్సహాయంగా చూసిందామె

"నీ భ్రమ అనసూయా! గాల్లో దీపం నిలుస్తుందా? పద....." యాభైఏళ్ళ సుబ్బారెడ్డి ప్రక్కకు తిరుగుతూ అన్నాడు.

పక్కన మండపం...... ఆ మండపం మీదమొండి స్తంభం. ఆ స్తంభం పక్కన నిల్చుందో అమ్మాయి

ఆ అమ్మాయికో పదహారేళ్ళుంటాయి. నన్నగా, పొడవుగా వుంది.

అంతంత పెద్ద కళ్ళతో ఆరిపోతున్న దీపంవైపు, సహనంగా అగ్గి పుల్ల వెలిగిస్తున్న అనసూయమ్మ వైపు విచిత్రంగా చూస్తోంది ఆ అమ్మాయి.

ఆ అమ్మాయిని చూసాడు సుబ్బారెడ్డి.

"ఏం లక్ష్మీ! దేవుడి దండం పెట్టుకోడానికికొచ్చావా? అభిమానంగా పలకరించాడాయన

సమాధానం చెప్పకుండా ముందుకో అడుగువేసింది లక్ష్మి.

చిరుగుల ఎర్రటి జాకెట్టు.......లంగా.......

ఆ అమ్మాయి ఎప్పుడు చూసినా జాలిపడుతుంటాడాయన.

చదివించమని లక్ష్మి తండ్రికి చెప్పాడు. చదువుకోమని లక్ష్మి చెప్తాడు.

తను చెప్పడం వరకే ఏమీ సహాయం చెయ్యలేడని తెల్సు.

మరి దీపాన్ని వెలిగించే ఓ క లేక, నలభై ఏళ్ళ అనసూయమ్మ లేచి నిలబడింది.

"నేను చెప్పానా! ఆ దీపం వెలగదని. నీ ఛాదస్తం.....పద" బల హీనంగా నవ్వాడు సుబ్బారెడ్డి.

"అంతేలెండి.....మీరన్నదే నిజం....." ముందుకొచ్చింది అన సూయమ్మ.

"ఇవాళ గాలి మరింత విసురుగా వుంది అనసూయా......" మంటపంలోకి వస్తూ అన్నాడాయన

"గాలి లేనప్పుడైనా దీపం ఎంతసేపు వెలగించిందని? సోమవారం నాడైనా......ఓ దీపం వెలిగిస్తే........" బాధగా అందావిడ.

"ఈ ఊరి శివుడికి దీపం అచ్చిరాదేమో......." నిర్లిప్తంగా అన్నాడాయన.

మరింత ముందుకొచ్చింది లక్ష్మి. మాస్టారు మాటలకు లక్ష్మి నవ్వొచ్చింది.

"ఏం లక్ష్మీ నవ్వుతున్నావ్? నీక్కూడా దేవుడు చులకనైపోయాడా?" ఆడిగాడాయన.

"లేదు సార్! గాల్లో కాదు........తుఫానులో కూడా దీపం వెలుగుతుంది సార్. వెలిగించడాన్ని బట్టి వుంటుంది. " పెద్ద అరిందలా అంటున్న లక్ష్మి ముఖంవైపు ఆశ్చర్యంగా చూశాడు సుబ్బారెడ్డి

"గాల్లో దీపం వెలుగుతుందా......ఎలక్ట్రిక్ దీపమా?" అనసూయమ్మ అమాయకంగా అడిగింది

“లేదమ్మగారూ! ప్రమిదలో దీపమే” అనసూయమ్మ వైపు అమాయకంగా అనసూయమ్మ అమాయకంగా అడిగింది.

“ఎలా.......?! భార్యా భర్తలిద్దరూ అడిఫగితే చెప్తాను......ఏం మాష్టారూ! పందెం కడతారా?”

హుషారుగా అడిగింది లక్ష్మి.

“దేవుడి దగ్గర దీపం వెలిగించడానికి పందెం ఏమిటే........చేతనైతే వెలిగించు” అంది అనసూయమ్మ

సుబ్బారెడ్డి లక్ష్మి నఖశిఖ పర్యంతం చూశాడు

లక్ష్మిలో వయసు తెస్తున్న మార్పుల్ని గమనించడాయన

పల్లె వీధుల్లో, పంటల్లేని పొలాల్లో లక్ష్మి ఒంటరిగా, అమాయకంగా తిరుగుతున్నప్పుడు-

కుర్రాళ్ళందరూ అమె గుండెలవైపు, ఆబగా చూడడం, ఏదో మిషతో ఆమెను తాకడానికి ప్రయత్నించడం ఆయనకు తెల్సు.

రెండు మూడుసార్లు తన భుజంమీద కండుమీద కండువాని ఇవ్వడానికి ప్రయత్నించాడు

ఆ కండువాని, తనకెందుకు మాస్టారు ఇస్తున్నాడో తెలియని లక్ష్మి

“మగాళ్ళ కండువా నాకెందుకు.....” అని పరుగు పరుగున వెళ్ళిపోయేది.

ఆ సంఘటన గుర్తుకొచ్చింది సుబ్బారెడ్డికి

మామూలుగా యిస్తే లక్ష్మి కండువాను తీసుకోదు. ఏదో కారణమ్మీద లక్ష్మికి ఆ కండువాని యివ్వాలి నిర్ణయించుకున్నాడాయన.

లక్ష్మి అమాయకమైన ముఖంవైపు చూశాడాయన.

“అలాగే లక్ష్మీ! దేవుడు దగ్గర దీపాన్ని, గంటసేపు ఆరకుండా నువ్వు నెలిగించాలి వెలిగించావనుకో......నా కండువా నీకిస్తాను” అన్నాడాయన

నవ్విందే లక్ష్మి

“నాకెందుకది.......పది రూపాలిస్తారా? చెప్పండి......గంటసేపు ఏమిటి, ఆరుగంటలసేపు ఆరకుండా, ఆ దీపాన్ని నేను వెలిగిస్తాను” మరింత ఉషారుగా అంది లక్ష్మి

“ఆరు గంటలసేపా.......” మరింత ఆశ్చర్యంగా వుందాయనకు

“అవును పది రూపాలిస్తారా? చెప్పండి.......” రెట్టించింది లక్ష్మి.

“ఇస్తాన్లే. వెలిగించు......” రాతి ఆరుగుమీద చతికిలబడుతూ అన్నాడాయన.

మొదట విసుక్కున్నా, అనసూయమ్మకు కూడా ఆశ్చర్యంగా వుంది ఈ పందెం.

తను కూడా భర్త పక్కనే కూర్చుంది అనసూయమ్మ

“మరి వెలిగించు చూస్తావేం? అన్నాడు సుబ్బారెడ్డి.